
18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 13 మార్చి 2025
పేజీలు : 11

అర్హులైన ప్రతి ఒక్కరికి

# తెల్ల రేషన్ కార్డులు



-ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 12): అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రజాపాలనలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో కొత్త రేషన్‌కార్డులు మంజూరైన లబ్ధిదారులకు బుధవారం రేషన్ బియ్యం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారిగా సంక్షేమ పథకాలు జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.కృష్ణయ్య, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, గుడి మల్కాపూర్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ దావల్‌గారి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, షాబాద్ దర్శన్, గుండాల రాములు, జనార్దన్ తదితరులు ఉన్నారు.

నార్సింగి మున్సిపాలిటీలో అభివృద్ధికి

# ప్రత్యేక కృషి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 12): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా రూ.81 కోట్లతో మున్సిపాలిటీలో ముఖ్యమైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.20 కోట్లతో కోకాపేట్ విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్డు అభివృద్ధి సుందరీకరణ, రూ.11.50 కోట్లతో రాయల్‌ఫంక్షన్ హాల్ నుంచి నార్సింగి జంక్షన్ వరకు ప్రస్తుతం ఉన్న మిగతా 6లో

# ప్లాస్టిక్ రహితం ఇంకెంత దూరం...?

- పబ్లిసిటీకే పరిమితమైన ప్లాస్టిక్ నిషేధం
- మేడ్చల్‌లో ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ..?
- అవగాహన లోపమా... సిబ్బంది నిర్లక్ష్యమా...?
- మేడ్చల్‌లో విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం
- బహిరంగంగా విక్రయాలు
- పట్టించుకోని పురపాలక సంఘం అధికారులు



3 లో

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 12) : ప్లాస్టిక్ భూతంలా భయపెడుతోంది. ఇల్లు, వాకిలి, వీధి, కాల్వలు, చెరువులు,ఇలా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కమ్మేస్తోంది. ప్లాస్టిక్ ఆరోగ్యానికి ప్రమాదకరమని, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదు. దీనికి ప్రజల అవగాహన లోపమా..? మేడ్చల్ పురపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యమా..? మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో విచ్చలవిడిగా కవర్ల వినియోగం దీనికి సంకేతం ! 50 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. దీన్ని పక్కాగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా నగర వీధులు, మురుగు కాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయి. ఫలితంగా పర్యావరణం దెబ్బతింటోంది.

పదవులను మార్చడం ఎజెండాయే...

# మహా సభ ఉద్దేశ్యమా.?

టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి నూతన కమిటీ ఎన్నికను పునః పరిశీలించి వెంటనే రద్దు చేయాలని

రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు

రఘుపతి, గణేష్ , సురేష్, చంద్రశేఖర్, నర్సింహ్మా తదితరులు రాష్ట్ర కమిటీకి సూచించారు.

2 లో

# కేజీబీవీ ఆకస్మిక తనిఖీ



- నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురి
- విద్యార్థులకు సరైన వైద్యం అందించాలి
- స్పెషల్ ఆఫీసర్ కు మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి ఆదేశం

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 12): తాండూర్ మండలం జినుగుర్తి గేటు సమీపంలోనున్న కస్తూర్బా గురుకుల పాఠశాల( కేజీబీవీ)ని స్పెషల్ ఆఫీసర్‌కు మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల కళాశాలలోని తరగతి గదులను, వంటగదిని, బాత్రూములను, మధ్యా హ్న భోజనాన్ని పరిశీలించారు. బియ్యాన్ని కూడా ప్రత్యేకంగా పరిశీ లించడం జరిగిందని పేర్కొన్నారు మిగతా 2లో

అప్రమత్తతోనే

# ఆరోగ్యం



రోగికి చికిత్స చేస్తున్న డా. కేజీ శంకర్

- నేడు ప్రపంచ కిడ్నీ దినోత్సవం
- వికారాబాద్ జిల్లా మేజర్ న్యూస్ ప్రత్యేక కథనం

5 లో

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 12):

# పదవులను మార్చడం ఎజెండాయే...
# మహా సభ ఉద్దేశ్యమా.?

- జర్నలిస్టుల సమస్యలపై తీర్మాణాలేవీ.?
- హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించరా
- సభకు వచ్చిన వారు ఇంటికెళ్లాక ఏకపక్షంగా కమిటీని వేయడం అన్యాయం
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా కమిటీని రద్దు చేయాలి
- జిల్లా టీయూడబ్ల్యూజే సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, గణేష్, చంద్రశేఖర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రఘుపతి చిత్రంలో గణేష్, సురేష్, చంద్రశేకర్, నర్సింహ్మా, కృష్ణ, శంకర్ తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 12) : టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి నూతన కమిటీ ఎన్నికను పునః పరిశీలించి వెంటనే రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, గణేష్ , సురేష్, చంద్రశేకర్, నర్సింహ్మా తదితరులు రాష్ట్ర కమిటీకి సూచించారు. బుధవారం నాడు మీడియా సమావేశంలో మాట్లాడిన సీనియర్ జర్నలిస్టు రఘుపతి మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా కమిటీ మహాసభ జరిగిన తీరును తీవ్రంగా ఖండించారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై, వారి సంక్షేమంపై, ఆధునిక జర్నలిజంలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించి తీర్మాణాలు చేయాల్సిన మహాసభ ఉద్దేశ్యాన్ని పూర్తిగా ఏకపక్షంగా, నియంతృత్వంగా మలచి కేవలం కొందరికి అధికారాన్ని (పదవిని) కట్టబెట్టిందుకు మాత్రమే ఈ మహాసభ ను నిర్వహించినట్లుగా ఉందని ఆయన అన్నారు. జిల్లాలోని ఒక వర్గానికి మాత్రమే పెద్దపేట వేస్తూ మరికొంత మంది జర్నలిస్టు నాయకులు తమ అనుచరులకు పదవులు కట్టబెడుతూ అన్యాయంగా వ్యవహరించారని ఆరోపించారు. ఓ బీఆర్ఎస్ మాజీ మంత్రికి పీఆర్వోగా వ్యవహరించిన వ్యక్తికి రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టడం కోసం మాత్రమే ఈ మహాసభను నిర్వహించినట్లు వ్యవహరించారని మండిపడ్డారు. ఈ వ్యహవారాన్ని జర్నలిస్టులు వ్యతిరేకిస్తున్నా... పట్టించుకోకుండా ఆఖరు క్షణంలో ఎక్కడి వాళ్లు అక్కడ వెళ్లిన తరువాత కమిటీ మొత్తాన్ని కాకుండా అధ్యక్ష, కార్యదర్శులను మాత్రమే ఏకగ్రీవం చేయడంపై ఆంతర్యమేంటని రఘుపతి ప్రశ్నించారు. గత ప్రభుత్వం జర్నలిస్టు వ్యతిరేఖ కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా తాము స్పందించామని, రాష్ట్ర స్థాయి నాయకులు దేవులపల్లి అమర్, విరాహత్ అలీ, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి లాంటి నాయకుల పిలుపుకు శిరసావహించి ఎన్నో కార్యక్రమాలలో పాలు పంచుకున్నామని ఈ సందర్భంగా రంఘుపతి గుర్తు చేశారు. ఎన్నో కష్ట నష్టాలను జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఖుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, తాండూరు, రాజేంద్రనగర్, చేవెళ్ల, మహేశ్వరం, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, షాద్ నగర్, ఎల్బీనగర్ తదితర నియోజకవర్గాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్పందించడం జరిగిందని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు నూతన కమిటీ ఎన్నిక రాత్రిపూట జరిగిందని, సీనియర్ జర్నలిస్టుల సూచనలు, సలహాలు తీసుకోకుండా నియమించడం సబబు కాదన్నారు. ఉన్నతమైన విలువుకల్గిన యూనియన్‌లో ఏళ్ల తరబడి పనిచేసిన సీనియర్ జర్నలిస్టులకు సన్మాన సత్కారాలు లేకుండా నిన్న మొన్న జర్నలిజంలో అడుగుపెట్టిన వారిని అందలమెక్కించి సన్మానాలు చేయడం విడ్డూరంగా ఉందని, దీనికి ఎంతో మంది జర్నలిస్టులు బాధపడ్డారన్నారు. ఇలాంటి పరిణామాల వల్ల యూనియన్‌కు చెడ్డ పేరు వచ్చిందని, పెద్దలు దేవులపల్లి అమర్, విరాహత్ అలీలు ఈ కమిటీ ఎర్పాటు పట్ల పునఃపరిశీలన చేయాలని, ఈ కమిటీని రద్దు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### మహాసభగా భావించడం లేదు : గణేష్

మంగళవారం నాడు శంకర్ పల్లిలో జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా మహాసభను తాము ఓ జర్నలిస్టు మహాసభగా గుర్తించడం లేదని సీనియర్ జర్నలిస్టు గణేష్ వ్యాఖ్యానించారు. కేవలం పదవి మార్పు ఎజెండాతోనే ఈ సభను నిర్వహించారని అనిపిస్తుందని విమర్శించారు. టీయూడబ్యూజే రంగారెడ్డి గత కమిటీలో ఏనాడు చర్చలు జరుగలేవని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో జిల్లా జర్నలిస్టులు అంతా ఏకమై తమ సమస్యలపై పోరాటాలు, నిరసనలు చేస్తున్న సందర్భంలో అందరి సమక్షంలోనే అన్ని స్థాయిలలోని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నపాలు చేసినా ఫలితం దక్కలేదని అన్నారు. ఆ సందర్భంలో జర్నలిస్టులకు తోడుగా నిలిచి జర్నలిస్టుల ఆకాంక్షలకు అనుగుణంగా హామీలు ఇచ్చిన అప్పటి ప్రతిపక్ష నేతలు ఇప్పుడు ఎమ్మెల్యేలుగా ఉన్నారని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తే ముఖ్యమంత్రిగా ఉన్నారని... అలాంటి పరిస్థితుల్లో మహాసభకు వారిని ఆహ్వానించి జర్నలిస్టుల సమస్యలను విన్నవించే కార్యక్రమాన్ని సంఘం నాయకులు పూర్తిగా మర్చిపోయారని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎన్నో సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలకు మహాసభ ద్వారా ప్రజా ప్రతినిధులు వచ్చి ఉంటే కొంతమేర పరిష్కారం దొరికేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దిశ రంగారెడ్డి జిల్లా బ్యూరో ఇంచార్జి సురేష్, చంద్రశేఖర్, రాచళ్లపల్లి నర్సింహ్మా, దరువుల శంకర్, కృష్ణ, జనార్ధన్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

***మొదటిపేజీ తరువాయి...*** తనిఖీ సమయంలో విద్యార్థులకు డైనింగ్ హాల్ లేక ఇబ్బందులు పడుతున్నారని గమనించడం జరిగిందాని తెలిపారు. తనిఖీ సమయంలో నలుగురు విద్యార్థులు అస్వస్థకు గురైనట్టు గుర్తించడం జరిగిందన్నారు. ఈ విషయమై కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఆశలతను విద్యార్థులకు సరైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించడం చేపట్టాలన్నారు. ఏఎన్ఎం పరిశీలించడం జరిగిందని తల్లిదండ్రులకు ఈ విషయం తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఆశలత తెలియజేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందడం లేదని గ్రహించడ జరిగిందని పేర్కొన్నారు.

# ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నేతల విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఆవిర్భావం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసి పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఇతర నేతలతో కలిసి మాట్లాడారు.. ఈనెల 10న మిలియన్ మార్చ్ డేను పురస్కరించుకొని గన్ పార్క్ వద్ద జరిగిన కార్యక్రమానికి హాజరైన ఉద్యమకారులందరికి అభినందనలు తెలిపారు. జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమ సమయంలో జరిగిన మిలియన్ మార్చ్ ఒక చారిత్రాత్మక కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారని అన్నారు.

# అక్రమార్కులతో చేతులు కలిపిన ఎస్సై అరాచకాలపై డీజీపీకి ఫిర్యాదు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వనపర్తి జిల్లా పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అవినీతి, అరాచకాలపై విచారణ జరిపి అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజీపీకి బీసీ పొలిటికల్ జేఏసీ ఫిర్యాదు చేసింది.బుధవారం హైదరాబాద్, లక్డికాపూల్ లోని డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడారు. పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, రేషన్ మాఫియాలతో కుమ్మక్కై నెలకు దాదాపు రూ. 10 లక్షల దాకా వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఇటీవల ఓ మహిళ మెడలో నుంచి బంగారం చోరీకి గురైందని... ఆ రికవరీ మొత్తాన్ని కోర్టులో డిపాజిట్ చేసి కోర్టు ద్వారా బాధితులకు ఇవ్వాలి.. కానీ ఆయన దుర్బుద్ధితో కోర్టులో రూ. 70వేలు మాత్రమే డిపాజిట్ చేసి మిగతాది లంచంగా తీసుకొని బాధితులకు ఫోన్ పే ద్వారా రూ. 50వేలు ఒకసారి, రూ. 30 వేలు మరొకసారి వేసి మమ అనిపించారని, మరొక మహిళకు సైతం రూ. 50వేలు ఫోన్ పే చేసినట్లు తెలిపారు. ప్రధాన పత్రికలలో ఆధారాలతో సహా కథనాలు వచ్చినా జిల్లా ఎస్పీ కాని, ఐజీ కానీ చర్యలు తీసుకోవడం లేదని, అందుకే ఎస్సై అరాచకాలపై డీజీపీకి ఫిర్యాదు చేశామని అన్నారు. ఎస్సై అరాచకాలపై సాక్ష్యాధారాలు, బాధితులతో మాట్లాడిన కాల్ రికార్డింగులు, ఆయన మీద సేకరించిన అన్ని వివరాలను డీజీపీకి అందించడం జరిగిందని అన్నారు.

# ప్లాస్టిక్ రహితం ఇంకెంత దూరం...?

- పబ్లిసిటీకే పరిమితమైన ప్లాస్టిక్ నిషేధం
- మేడ్చల్‌లో ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ..?
- అవగాహన లోపమా... సిబ్బంది నిర్లక్ష్యమా...?
- మేడ్చల్‌లో విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం
- బహిరంగంగా విక్రయాలు
- పట్టించుకోని పురపాలక సంఘం అధికారులు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 8) :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్‌పై యుద్ధం ప్రకటించాయి. పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించినా.. మండల కేంద్రమైన మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో మాత్రం ప్లాస్టిక్ ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నప్పటికీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పాలిథీన్ కవర్లు విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ హోల్సేల్ షాపులపై పురపాలక సంస్థ అధికారులు ఇంతవరకు దృష్టిపెట్టిన దాఖలాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. కిళ్ళీ కొట్టు నుంచి సూపర్ మార్కెట్ వరకు ప్లాస్టిక్ విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. రోజుకు దాదాపు ఐదు నుంచి పది టన్నుల చెత్త సేకరించాల్సి ఉంది. అయినప్పటికి దీనిపై దృష్టి పెట్టడం లేదు. జాతీయ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ చట్టం- 2016 ప్రకారం 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచుల వినియోగం నిషేధం. వీటివల్ల పర్యావరణం దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని స్థానిక సంస్థలకు కేంద్రం ఆదేశాలు జారీచేసింది. అయినా మేడ్చల్ పురపాలక సంస్థ అధికారులు ప్లాస్టిక్ నిషేధాన్ని సీరియస్ గా తీసుకోలేదు. కానీ దీనిని పక్కాగా అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ కూడా ప్లాస్టిక్ నిషేధం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**నిబంధనలను అతిక్రమిస్తున్న వ్యాపారసంస్థలు :**
ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగంపై చర్యలు చేపట్టినప్పటికీ పలు వ్యాపార సంస్థలు పట్టించుకోవడం లేదు. తమ వ్యాపారాల లాభం కోసం ప్లాస్టిక్ను ఇష్టారీతిన వాడుతున్నారు. ప్లాస్టిక్ లేనిదే జీవితం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. యథేచ్ఛగా ప్లాస్టిక్ వస్తువులు, బ్యాగులను వినియోగిస్తున్నారు. పలువురు నిపుణులు కూడా ప్లాస్టిక్‌ను వాడవద్దని చెప్పినప్పటికీ ప్రజలు కూడా పట్టించుకోవడంలేదు. చిన్న వ్యాపారస్తుల నుంచి మొదలుకొని పెద్ద పెద్ద వ్యాపారులు ప్లాస్టిక్ బ్యాగులను వినియోగదారులకు అంటగడుతున్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో చెత్త కన్నా ప్లాస్టిక్ బ్యాగులు, గ్లాసులు, వస్తువులు ఎక్కువగా కనబడడం గమనార్హం. ఫంక్షన్ హాలులో కూడా ప్లాస్టిక్ వస్తువులను వాడుతున్నారు. తినే అన్నం ప్లేట్ మొదలుకొని చేతులు కడుక్కునే గ్లాసుల వరకు ప్లాస్టిక్ నే వాడుతుండడం గమనార్హం.






**ప్లాస్టిక్ వాడడంతో కలిగే నష్టాలు...:**
ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళిత పదార్థం. దీనితో అనేక వస్తువులను తయారు చేయవచ్చు. ఇవి అత్యంత అందం గాను, రంగు రంగులతో ఉండి అత్యంత చౌకగా ఉండడంతో ప్లాస్టిక్ ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం లోకి వచ్చింది. కానీ దీని వలన కలిగే హాని అంతా ఇంతా కాదు. ప్రాథమిక కారణం కాలువలు మూసుకుపో వడం, భూగర్భ జలాల కాలుష్యం మొదలైన వాటితో విచక్షణ రహితంగా ఉపయోగించే రసాయనాల వల్ల పర్యావరణ సమస్యలు ఉత్పన్నమవుతు న్నాయి. ప్లాస్టిక్ భూగర్భంలో కలిస్తే కొన్ని వేల సంవత్సరాలైనా అవిభూమిలో నే ఉంటాయి. దీంతో ప్రాణి కోటికి తీవ్రమైన హాని కలుగుతుంది. ప్లాస్టిక్ రహిత సమాజంగా మారాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది.

**విక్రయదారులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి :**
జాతీయ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ చట్టం-2016ప్రకారం 50 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం కలిగినసంచులు, ఇతర ప్లాస్టిక్ ఉత్పత్తులను తయారు చేసే వారితో పాటు వాటిని విక్రయించేవారంతా తమ పేర్లను పురపాలక సంఘం సంస్థలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ప్రతి నెలా రూ.నాలుగు వేలు ఫీజు కింద చెల్లించాలి. అలా కాకుండా ఎవరైనా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచులు, ఇతర వస్తువులను ఉత్పత్తి చేసినా, విక్రయించినా రూ.ఐదు వేలు జరిమానా విధించవచ్చు. ఒకవేళ కొనుగోలుదారులు ఎవరైనా 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన సంచులతో దొరికితే రూ.500 వరకూ జరిమానా విధించే అధికారం అధికారులకు ఉంటుంది.



**ప్రజారోగ్యం పై ప్రభావం :**
ప్లాస్టిక్ సంచులను విచ్చలవిడిగా వినియోగించడం వల్ల ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ సంచులను డంపింగ్ యార్డుల్లో తగులబెట్టడం వల్ల వెలువడే విషవాయువులు శ్వాసకోశ వ్యాధులు, కేన్సర్ వంటి రోగాలకు కారణమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే డ్రైనేజీల్లో పేరుకుపోయే ప్లాస్టిక్ వ్యర్థాలు దోమలకు ఆవాసాలుగా మారి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి రోగాల వ్యాప్తికి కారణంగా మారుతున్నాయి.

---

# ఆరోగ్యకరమైన జీవనం కోసం క్రీడల పాత్ర కీలకం – డాక్టర్ ఎస్.ఎస్.దిలీప్



ముఖ్య అతిధికి జ్ఞాపికను బహుకరిస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 12) : ఉరుకల పరుగల జీవితంలో ఆరోగ్యకరమైన జీవన శైలిలో క్రీడల పాత్ర కీలకమని జెఎన్‌టియు హైదరాబాద్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్, స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎస్.దిలీప్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘణపూర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, కేపిఆర్‌ఐటీసిఓఈ సంయుక్తంగా బుధవారం, గురువారం రెండు రోజుల పాటు జాతీయ స్థాయి క్రీడా ఉత్సవం పేరుతో కురుక్షేత్ర–2025 క్రీడా పోటీలను డాక్టర్ ఎస్.ఎస్ దిలీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలిగిస్తాయని అన్నారు. యాజమాన్యం చదువులతో పాటు విద్యార్థులను క్రీడారంగంలో రాణించే విధంగా జాతీయ స్థాయి క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం హర్షనీయమని తెలిపారు. విద్యార్థులు ఈలాంటి క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేపిఆర్‌ఈఎస్ డైరెక్టర్ డి.సుధీర్ ప్రేమ్ కుమార, కేపిఆర్‌ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర ఏక్లార్కర్, కేపిఆర్‌ఐటీసిఓఈ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు ఏ.రంజిత్, టి.లివిజా రాణి, సంజీవులు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



బాలికలు కబడ్డీ ఆడుతున్న దృశ్యం.

---

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఆశ్రమ పాఠశాలను సందర్శించిన అధికారులు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 12): విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యమైది అందించాలని తహసీల్దార్ ప్రభులు,ఎంపీడీఓ సోమలింగం జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆశ్రమ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలచందర్ కు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులకు మంచి చదువుతో పాటు పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రపంచంలో ఎంత ఎత్తుకు ఎదగాలన్న చదువుతో మాత్రమే సాధ్యమని విద్యార్థులతో అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలల్లో పాల్గొనీ పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లింగప్ప,పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,మహేష్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,తదితరులు పాల్గొన్నారు.

# నేదునూరును గ్రామాన్ని ప్యూచర్ సిటీలో కలపాలి

## అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన గ్రామస్తులు



కందుకూరు,మేజర్‌న్యూస్ (మార్చి 12): తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసయబోయే ప్యూచ ర్ సిటీలో నేదునూరు గ్రామాన్ని కలపాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బుధవారం శ్రీశైలం జాతీయ రహదారి నేదునూరు గేట్ వద్ద అఖిలపక్ష నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...కందుకూరు మండలంలోని అత్యధిక జనాభ కలిగిన గ్రామం నేదునూరు అని పేద, మధ్య తగరతి ప్రజలు నివస్తారని, కూలీ,ప్రైయివేట్ ఉద్యోగాలతో జీవనోపాధితో జీవిస్తున్నారని తెలిపారు. నేదునూరు గ్రామం కందుకూరు మండలానికి 3 కిలోమీటర్లు ఉన్న,ప్రభుత్వం మహేశ్వరం మున్సిపాలిటీలో కలపాలని చూస్తున్నారని, దీనితో అభివృద్ధిలో వెనుకబడిపోతామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్యూచర్ సిటీలో మండలంలోని మిగితా 7 గ్రామాలను కలపాలని లేకపోతే కందుకూరు మండలంగానే ఉంచాలని డిమాండ్ చేశారు. కందుకూరు మండలంలోని అన్ని గ్రామాలను ప్యూచర్ సిటీలో కలిపాలని కోరారు.లేకపోతే అన్ని గ్రామాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున కందుకూరు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, కాసుల రామకృష్ణారెడ్డి,బాల్‌రాజ్ యాదవ్, బుడ్డీరపు శ్రీనివాస్, సోలీపేట్ అమరేందర్‌రెడ్డి, సోమరాజు వెంకటేష్, కృష్ణ నాయక్, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, నల్లీ శ్రీధర్, పి.శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అంకంగళ్ల కుమార్, రవిందర్ గౌడ్, సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి

## –ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 12)ః విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. ఏబీవీపీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు బుధవారం చేవెళ్లలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని మండిపడ్డారు. గత బడ్జెట్‌లో విద్యాభివృద్ధికి 7శాతం నిధులే కేటాయించిందని, రానున్న బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న పీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని భర్తీ చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలన్నారు. ప్రైవేట్ విద్యసంస్థల్లో విద్యార్థుల నుంచి యాజమాన్యాలు అధిక ఫీజులు వసూల్ చేస్తున్నారని మండిపడ్డారు. అధిక ఫీజులు వసూల్ చేస్తున్న విద్యసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఏబీవీపీ నాయకులు ప్రేమ్, శివ, సంధ్య, పూజిత తదితరులు ఉన్నారు.


# సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బాలాపూర్ సిఐ, మాజీ మేయర్ పారిజాత

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 12):మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15 డివిజన్ అర్చిడ్ కాలనీలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవలో బాలాపూర్ సిఐ సుధాకర్ తో పాటు బాలాపూర్ పోలీస్ సిబ్బంది తో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి హాజరై,ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సీసీ కెమెరాలు ఉండడం వల్ల కాలనీలో వచ్చిపోయే కొత్త వాళ్లను కాలనీలో దొంగలను సిసి ఫుటేజ్ ద్వారా పట్టుకోవడం పోలీసులు చేదించడం తొందరగా అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల రాజేందర్రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సిఐ సుధాకర్, ఎస్ఐ సైదులు, ఎస్ఐ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, సీసీ కెమెరాలు దాత సయ్యద్ అఫ్జల్ అహ్మద్, కమిటీ సభ్యులు సయ్యద్



షకీబ్, మహమ్మద్ ఖలీమ్, మోయిజ్ నాయిమ్,అహమ్మద్, అనీష్ ఖయ్యుమ్, ఇక్బాల్ బాలాపూర్ పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎక్స్ ఎంపిపి వై. రవీందర్ యాదవ్



జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి.12): మండల కేంద్రము లోని వి యన్. గార్డెన్ లో బుధ వారము నాడు వివాహ వేడకలలో ఎక్స్ ఎం పి పి . వై. రవీందర్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ వేడు కలలో రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈ ట గణేశ్. స్థానిక బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హా అపెజ్. సింగిల్ విండో వైస్ చైర్మన్ పదకంటి వెంకటేష్. డైరెక్టర్ జబ్బార్. మాజీ సర్పంచ్ మిదిగడ్డ బాబూరావు. అశోక్. జే కే. నర్శిములు. శ్రీ శే లము. తుమ్మలపల్లి బంగారు రాములు బంగారు రామచంద్రయ్య. కొండి యద య్య. రమేశ్. వెంకట్ రాములు. మోగులయ్య. నర్సిములు. మోతీలాల్ నాయక్. ధీమా గణేశ్. ఎక్స్. ఎం పి టి సి. ప్రమోద్ రావు. అక్రమ్. జబ్బార్. శేకర్. హొటల్ అజ్మారి. పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## మాజీ చైర్‌పర్సన్ బరిగెల హేమలత గౌడ్




కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 12): మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ బరిగెల హేమలత గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని అవేర్ మాధవ న్‌జీ బీఈడీ కళాశాలలో విద్యార్థులు మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అడ్వకేట్ స్వాతి, డాక్టర్ రమ్య, రాజేశ్వరీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నేటీ సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండి, ఉన్నత చదువులు చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. మనో ధైర్యంతో ముందుకు సాగి, సమాజంలో తమ లక్ష్యాలకు అనుగుణంగా జీవించాలన్నారు.మహిళలపై జరుగుతున్న అగయిత్యాలను జరగకుండా మహిళలను చైతన్యంగా ఉండే విధంగా కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకన్న, అధ్యాపకులు మహిపాల్, విమల,నిర్మల, విద్యార్థులు ఊటు మహేందర్, శ్రావణి, జ్యోతి ప్రసాద్, హరీష్, అఖిల, సుశీల, నందిని, అనూష, భాగ్య, మెర్సి, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ మార్కెట్‌ను సందర్శించిన చేవెళ్ల పాలక వర్గం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 12)ః చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. రైతులకు ఏ విధంగా సేవలందిస్తున్నారని కర్నూల్ మార్కెట్ పాలకవర్గాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు మాట్లాడుతూ.... రైతులకు మెరుగైన సేవలందించేందుకు కర్నూల్‌మార్కెట్‌కమిటీని సందర్శించడం జరిగిందన్నారు. అక్కడ రైతులకు అందిస్తున్న సేవలను తెలుసుకుని చేవెళ్ల ప్రాంత ప్రజలకు సేవలందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు తుమ్మలపల్లి జనార్దన్, వెంకట్‌రెడ్డి, మల్లేష్, సుదర్శన్‌గౌడ్, సత్యనారాయణ, యాదిరెడ్డి, రాములు, నరేందర్, యాదయ్య, అనిప్, బాలయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు – పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 12): మహిళలు సాధికారత సాధించేందుకు ఐకమత్యంతో పని చేయాలని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. యునైటెడ్ హైదరాబాద్ సహాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్ల మద్దతుతో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో వివిధ అవగాహన సెషన్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రంగాల్లో మహిళల సహకారాన్ని గుర్తించారు. యునైటెడ్ వే హైదరాబాద్ సీఈఓ రేఖ శ్రీనివాస్ హాజరై మహిళా సాధికారత, నాయకత్వం గురించి స్ఫూర్తిదాయకమైన మాటలను పంచుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, సహాయకులు, స్థానిక ప్రతినిధులు, లబ్ధిదారులు, సహా అనేక మంది కమ్యూనిటీ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళల ఆరోగ్యం, విద్య, ఆర్థిక, స్వాతంత్ర్యం ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. యునైటెడ్ వే హైదరాబాద్ నిరంతర చొరవలు, సహకారాల ద్వారా మహిళల సంక్షేమం, కమ్యూనిటీ అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది.

# దాడి కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 12) ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయన్ పల్లి తండాకు చెందిన సీతి, పాండ్యా లపై దాడి చేసిన ముగ్గురు నిండితులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. కేసులో తాండకు చెందిన జటావత్ గోపాల్, అతని భార్య తారి, కుమారుడు చింటూ లను అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. ఈ నెల నాలుగో తేదీన నిందితులు భూమి విషయంలో తగాదా పడి గోపాల్ తల్లిదండ్రులైన సితి పాండ్యా లపై కట్టేలతో దాడి చేయగా వారు పోలీసులకుఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# అప్రమత్తతోనే ఆరోగ్యం

**● నేడు ప్రపంచ కిడ్నీ దినోత్సవం**
**● వికారాబాద్ జిల్లా**
**మేజర్ న్యూస్ ప్రత్యేక కథనం**



రోగికి చికిత్స చేస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 12)ః మూత్రపిండాలు (కిడ్నీలు ) శరీరంలోని మలినాలు, ఇతర వ్యర్థాలను రక్తం నుంచి వేరుచేసి మూత్ర రూపంలో బయటకు పంపిస్తాయి. శరీరంలో పొటాషియం, సోడియం, కాల్ సీఎం తదితర లవణాలు సమపాలలో ఉండేలా ఇవి పని చేస్తాయి. ఇంతటి కీలకమైన మూత్రపిండాలు రకరకాల కారణాలతో పాడవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో కిడ్నీలు పనిచేయక ప్రతినెల ఒకటి రెండు సార్లు శుద్ధి చేయించుకుంటున్న బాధితుల సంఖ్య 100లో ఉంది. నేటి ప్రపంచ కిడ్నీ దినోత్సవం నేపథ్యంలో మేజర్ న్యూస్ ప్రత్యేక కథనం. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, తగినంత నీరు తాగకపోవడం, ఒత్తిడి, సమయానికి మూత్రం పోయకపోవడం, నొప్పుల నుంచి ఉపశమనం కోసం అధికంగా యాంటీ బయాటిక్స్ మందులు తీసుకోవడం, మధుమోహం, అధిక రక్తపోటు, మూత్ర ఇన్ఫెక్షన్లతో కిడ్నీలపై ప్రభావం చూపుతున్నాయి. వంశ ఫారం పర్యంగా కూడా ఈ సమస్యలు వస్తున్నాయి. కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోవడంతో ఆసుపత్రుల్లో రక్త శుద్ధి (డయాలసిస్) చేయించుకోవలసి వస్తోంది. ఇందుకు మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట్, కొల్లాపూర్, కల్వకుర్తి, ఆలంపూర్, గద్వాల్, నారాయణపేట, వనపర్తి, వికారాబాద్ తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల్లోని డయాలసిస్ కేంద్రాల్లో రక్తశుద్ధి సేవలు పొందుతున్నారు.

**ప్రభుత్వం నుంచి పూర్తిగా ఉచితం...**

ఉమ్మడి జిల్లాలోని జిజిహెచ్, సిహెచ్ సీ, జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాల్లో 57 యంత్రాలు ఉన్నాయి, వాటిలో 424 మంది రోజు ఉచితంగా రక్త శుద్ధి సేవలు పొందుతున్నారు. వారికి నెలకు సరిపడా బ్లడ్ ఇంజక్షన్, ఐరన్ ఇంజక్షన్, అత్యవసర మందులు ఇస్తున్నారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా డయాలసిస్ సేవలు పొందుతున్నారు. రోగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కూడా కల్పించారు. ఒక్కో రోగిపై ప్రభుత్వం ప్రతినెల రూపాయలు 60వే లు ఖర్చు చేస్తోంది.

**జోగులాంబ గద్వాలలోనే ఎక్కువ...**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో కడితే గానీ డొక్కాడని పేదల ఎక్కువమంది ఉంటారు. పోషకాహారం లోపంతో ఒళ్ళు, కీళ్ల నొప్పులతో ఎక్కువ బాధ పడుతుంటారు. పని నుంచి సాయంత్రం ఇంటికి వచ్చాక ప్రమాదకర రసాయనాలతో తయారు చేస్తున్న కల్తీ కళ్ళు , నాటు సారా తాగుతున్నారు. కొందరు కీళ్లు, ఒంటి నొప్పుల నుంచి తరుచూ యాంటీ బయాటిక్ ఇంజక్షన్లు వాడుతున్నారు. ఇవన్నీ మూత్రపిండాలు దెబ్బ తినడానికి కారణం అవుతున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో తాగునీరు, ఇతర కారణాలతో అత్యధికంగా డయాలసిస్ రోగులు ఉన్నారు. గద్వాల ఆసుపత్రిలోని 11 డయాలసిస్ యంత్రాలతో నిత్యం 99 మంది వరకు రోగులు సేవలు పొందుతున్నారు.

**ఉమ్మడి జిల్లాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాలు...**

01). గద్వాల 11 యంత్రాలు, 99 రోగులు.
**02). వనపర్తి.. 10 యంత్రాలు 90 మంది రోగులు.**
03). నారాయణపేట 5 యంత్రాలు, 50 మంది రోగులు.
**04). మహబూబ్నగర్ 6 యంత్రాలు, 40 మంది రోగులు ,**
05). నాగర్ కర్నూల్ 5 యంత్రాలు 37 మంది రోగులు.
**06). కల్వకుర్తి 5 యంత్రాలు, 35 మంది రోగులు,**
07). కొల్లాపూర్ 5 యంత్రాలు, 33 మంది రోగులు.
**08). అచ్చంపేట 5 యంత్రాలు, 30 మంది రోగులు,**
09). అలంపూర్ 5 యంత్రాలు 10). మంది రోగులు.
**11). తాండూరు 8 యంత్రాలు, 72 మంది రోగులు,**
12). పరిగి 5 యంత్రాలు, 40 మంది రోగులు.
**13). వికారాబాద్ 7 యంత్రాలు 52 మంది రోగులు,**
14). కోడంగల్ 5 యంత్రాలు 35 మంది రోగులు.

**ఈ లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించాలి : డాక్టర్ ఏజీ శంకర్ మూత్రపిండ వ్యాధి వైద్య నిపుణులు మహబూబ్నగర్**



కాళ్లు, ముఖంలో వాపు, బాగా తిమ్మిర్లు వచ్చిన, బీపీ, మధుమోహన్ అదుపులో లేకపోయినా, మూత్రంలో మంట వచ్చిన, మూత్రం ఎరుపు రంగులో వచ్చిన, మూత్రంలో ప్రోటీన్ పోతున్నా, క్రియాటిన్ 1.5 ఎం.జి కన్నా ఎక్కువగా ఉన్న కిడ్నీ సమస్యలు వచ్చినట్లే. 90 రోజులలో అలా వైద్యుడిని సంప్రదిస్తే వ్యాధి తక్కువ కావడానికి ఆస్కారం ఉంటుంది. లేకపోతే డయాలసిస్ చేయాల్సి నా పరిస్థితి తలెత్తుతుంది. పోషకాహారం తీసుకోవడంతో పాటు ఎక్కువగా నీరు తాగాలి.



# విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు



అక్రమ కనెక్షన్లను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 12)ః ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ దుర్వినియోగానికి ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని విద్యుత్ అధికారులు రమేష్, కుమార్ రెడ్డి లు హెచ్చరించారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇటిక బట్టిల నిర్వహకులు విద్యుత్ దుర్వినియోగం చేయడాన్ని సమాచారం అందుకున్న అధికారులు పలు ఇటుక బట్టిల స్థావరాలను పరిశీలించారు. అక్రమంగా అనుమతులు లేకుండా వాడుతున్న విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేని విద్యుత్తు వాడకానికి ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ సందర్భంగా పలువురికి నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు రమేష్, పరమేష్ ఉన్నారు.


# మట్టిలో మెరిసిన మాణిక్యం

**● గ్రూప్ వన్‌లో సత్తా చాటిన వికారాబాద్ జిల్లా మోత్కుపల్లి విద్యార్థి ● విద్యార్థి ప్రతిభను ప్రశంసించిన విద్యావంతులు**



కోటపల్లి మేజర్ న్యూస్ (మార్చి 12)ః వికారాబాద్ జిల్లా కోటపల్లి మండలం మోతుకుపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి కూతురు సస్య రెడ్డి గ్రూప్ 1లో 462.5 మార్కులతో సత్తా చాటి మట్టిలో మాణిక్యంలా నిలిచింది. గ్రూప్ 1 లో వికారాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థి టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 పరీక్ష లో వికారాబాద్ జిల్లాకు చెందిన కెరెల్లి సస్య రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి ప్రోత్సాహంతో మొదటి అటెంప్ట్ తోనే సత్తా చాటి 462.5 మార్కులు సాధించింది. వికారాబాద్ జిల్లా కోటపల్లి మండల పరిధిలోని మోతుకుపల్లి గ్రామానికి చెందిన కెరెల్లి శ్యామలత, వెంకట్రెడ్డి దంపతుల కూతురు సస్య రెడ్డి విద్యాభ్యాసం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు హైదరాబాదులోని హిందీ పబ్లిక్ స్కూల్, 6 వ తరగతి నుంచి 10వ తరగతి వరకు శ్రీ చైతన్య స్కూల్ మాదాపూర్ హైదరాబాద్, ఇంటర్మీడియట్ ఐఎస్ఈ బెంగళూరులోని బిషాప్ కాటన్ స్కూల్లో, డిగ్రీ ఢిల్లీ యూనివర్సిటీ ఇంద్రప్రసత ఉమెన్ని కాలేజీలో బిఏ పొలిటికల్ సైన్స్ హానర్స్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఎంఏ పొలిటికల్ సైన్స్ మైత్రి కాలేజీలో చదువుతుంది. గ్రూప్ 1 నోటిఫికేషన్ రావడంతో మొదటిసారి ప్రిపేర్ అయ్యి గ్రూప్ 1 పరీక్షకు హాజరై జిల్లాలో టాపర్గా నిలిచింది. తన కూతురు సస్య రెడ్డికి గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం లభించిందని తండ్రి వెంకట్ రెడ్డి ఆనందం వ్యక్తం చేయగా, కోట్పల్లి మండలంలోని ఆయా గ్రామాల విద్యావంతులు, మేధావులు సస్య రెడ్డిని అభినందించారు.

# చింతకుంట గ్రామంలో నర్సరీని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి జైసుధ



నర్సరీని పరిశీలిస్తున్న దృశ్యం.

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 11)ః మండల పరిధిలోని చింతకుంట,కెరెల్లి గ్రామపంచాయతీలలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి జైసుధ క్షేత్ర పరిశీలన చేశారు. చింతకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీలో పెంచుతున్న ముక్కలను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డులను,గ్రామ పంచాయతీ ఎసెట్స్‌లను పరిశీలించారు. గ్రామ పంచాయతీకి తగు సూచనలు జారీ చేశారు. వీరితోపాటు ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్ పంచాయతీ సెక్రెటరీలు తదితరులు ఉన్నారు.

# మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

**● మారేపల్లి కస్తూరిభా గాంధీ గురుకుల పాఠవాలను తనికి చేసిన పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్**



పెద్దేముల్ మండల మారేపల్లి గురుకుల పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంను పరిశీలిస్తున్న ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్

పెద్దేముల్, మేజర్ న్యూస్(మార్చి 12): ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం విద్యార్థిణీలకు భోజనం అందచేయాలని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల మారేపల్లి కస్తూరి భాంగాధీ (కేజీబీవీస్) గురుకుల పాఠశాలను అకస్మీకం గా తనికి చేశారు. మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మంచి విధ్యను అందచేయాలన్నారు. పది రోజుల్లో జరుగు పదవ తరగతి పరీక్షలకు ఎంత మంది విద్యార్థుణీలు హజరవుతున్నారు, ప్రస్తుతం ఇంటర్ పరీక్షలు ఎంత మందివిద్యార్థుణీలు పరీక్షలు రాస్తున్నారని ప్రిన్సిఫాల్ రాజేశ్వరికి అడిగి తెలస్తున్నారు. మధ్యాహ్నం భోజనంను విద్యార్థిణీలతో కలసి భోజనం చేశారు. నాణ్యమైన భోజనం అందచేయాలన్నారు.. ప్రతి నిత్యం తప్పకుండా మెను ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. పదవ తరగతిలో మండలంలోనే మొదటి ర్యాంకు, ఉత్తమ ఫలీలాలు వచ్చెల విద్యార్థుణీలను తయారు చేయాలని ఉపాద్యాయులకు సూచించారు.రాత్రి సమయంలో ఎంత మంది టీచర్‌లు ఉంటున్నారు.ఇంక ఎవరు ఉంటున్నారని అడిగి తెలసుకున్నారు. మండలంలో పదోతరగతిలో టాఫ్ ఫలితాల్లో నిలువాలని విద్యార్థుణీలను కోరారు. ప్రభుత్వం విధ్యకు మొదటి ప్రాదాన్యాత ఇస్తుందని గుర్తు చేశారు. త్వరలో ఇంటర్ విద్యార్థుణీలకు కొత్త భవనం కాబోతుందన్నారు.



విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎమ్మార్వో

# విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలి

## ఏబీవీపీ టౌన్ సెక్రటరీ ఢిల్లీ భాను ప్రసాద్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 12): తెలంగాణ విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ టౌన్ సెక్రటరీ డిల్లీ భాను ప్రకాష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏబీవీపీ సమావేశంలో మాట్లాడుతూ... 2025–26 సంవత్సరానికి ప్రవేశపెట్టే బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫెండింగ్‌లోఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలన్నారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ఈ బడ్జెట్ సమీవేశాలలో విద్యారంగానికి నిధులు కేటాయించితో విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని, లేనిచో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శులు నర్సింహ, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.


# జిల్లెలగూడ ప్రాంతంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎం ఎం సి మాజీ కార్పొంటర్ బొక్క రాజేందర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 12): మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టిన మాజీ మంత్రి శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా రెడ్డికి మీర్పేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ప్రాంతంలో ఏ కాలనీలో చూసిన ఎండాకాలం వచ్చిందంటే మంచినీటి సమస్య చాలా తీవ్రతంగా ఉంటుందని మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరువ వల్లనే జిల్లెలగూడ ఓల్డ్ విలేజి పరిసర ప్రాంతాలలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. గతంలో మూడు రోజులకు ఒకసారి మంచి నీరు సరఫరా కావడంతో సరిపడా నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారని ముఖ్యంగా వేసవిలో సమస్య మరింత తీవ్రంగా ఉండేదని మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం రోజు విడిచి రోజు నీటి సరఫరా జరుగుతోందని కాలనీవాసులు డివిజన్ ప్రజల తరపున ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కీ జలమండలి జీ ఎం శ్రీనివాసరెడ్డి మేనేజర్ ప్రమోద్ రెడ్డి లకి జిల్లెలగూడ వివిధ కాలనీల ప్రజల తరపునుండి మనస్ఫూర్తిగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.


## నకిరేకల్ ఎమ్మెల్యేను కలిసిన కందుకూరు నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 12): నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేషంను కందుకూరు నాయకులు కలిసారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆదర్ల మహేందర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో ఆదర్ల రవీందర్, కద్దాల సుధాకర్,పోల్ సింగ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవకుడే నాయకుడు మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్

### ★కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యుగేందర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 12): సేవకుడే నాయకుడనే నినాదంతో యువత రాజకీయాలలో ముం దుండాలనే నిత్యం పిలుపునిచ్చే నాయకులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు కందూరి యుగేందర్ గౌడ్ అన్నారు.మహేశ్వరం మార్కెట్ కమిటీలో డైరెక్టర్ నియమితులైన యుగేందర్ బుధవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ....కాంగ్రెస్ పార్టీ అంకిత భావంతో పనిచేసినందుకు గుర్తింపుగా డైరెక్టర్‌గా నియమించడం విశేషంగా ప్రోత్సహించిన కెఎల్ఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాకు వెన్నంటు ఉంటూ ఎల్లప్పుడు ప్రోత్సహించిన కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగేందర్ ధన్యావాదాలు తెలిపారు.

## ఇంటర్మీడియట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన రుద్ర రాజ్ కుమార్ ఘనంగా శాలువాతో సన్మానించిన మాజీ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 12): మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో సాయి నగర్ కాలనీవాసులు అడ్వకేట్ రుద్రరాజ్ కుమార్ ఇంటర్మీడియట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన శుభ సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చిగురింత పారిజాతం నరసింహారెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి మనోహర్, నాయకులు రాముగౌడ్, గిరి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితంలేని ప్రశాంత్‌ను చేరదీసిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమం





బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 12): మతిస్థిమితం లేని ప్రశాంతు ను ఆదిభట్ల పోలీస్ సిబ్బంది మేరకు చేరదీసిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమం. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని నాదర్గుల్ గ్రామంలోనున్న ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో మతిస్థిమితం సరిగా లేనీ వ్యక్తి ప్రశాంత్(40) ఒంటిపై షర్టు లేకుండా రోడ్డుపై పడుకుని వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని తెలుసుకున్న ఆదిభట్ల పోలీస్ సిబ్బంది అతని పరిస్థితి గమనించి మాతృదేవోభవ అనాధ ఆశ్రమ నిర్వాహకుడు గట్టు గిరినీ సంప్రదించడంతో ఆశ్రమ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి ప్రశాంతను మాతృదేవోభవ అనాధ ఆశ్రమం లో ఆశ్రమం కల్పించడం జరిగిందన్నారు. నిర్వాహకులు మదిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని పూర్తి వరాలను కనుగొని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల పోలీస్ సిబ్బంది ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన భక్తులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 12):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ దుర్గా దర్బార్ మైసమ్మ ఆలయంలో మంగళవారం స్థానిక భక్తులు పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఘనాటే రాజు అమ్మవారిని ప్రార్థిస్తూ కాలనీ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, శ్రీరామ కాలనీ దినదినాన అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక భక్తులు జ్యోతి, సావిత్రి, సుజాత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

### కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 12): కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తగూడలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డును ప్రారంభించారు.కార్యక్రమంలో నాయకులు ఎండి ఖదీర్, బొక్క హనుమంత్‌రెడ్డి,సౌడపు శేఖర్‌గౌడ్, బొక్క దేవేందర్‌రెడ్డి, సామ పాండురంగారెడ్డి, కుమ్మరి కృష్ణ, అంజయ్య, నరేందర్‌రెడ్డి,శంకర్ గౌడ్, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో అభివృద్ధికి ప్రత్యేక కృషి

**మొదటిపేజీ తరువాయి...** బీటీ రోడ్డు వెడల్పు, ఫుట్‌పాత్ నిర్మాణం డివైడర్ నిర్మాణం, రూ.13 కోట్లతో కోకాపేట్ సర్కిల్ గండిపేట్ సాయిబాబా గుడి వరకు బీటీ రోడ్డు వెడల్పు ఫుట్‌పాత్ నిర్మాణం, డివైడర్ నిర్మాణం, రూ.10 కోట్లతో మంచిర్యాల బాలాజీనగర్‌లో మెయిన్ రోడ్డు కల్వర్ట్ నుంచి మూసీ నది వరకు బాక్స్ నిర్మాణం, రూ.1.50 కోట్లతో నార్సింగిలో ఆవు దూడ జంక్షన్ నిర్మాణం, రూ.8 కోట్లతో నార్సింగిలో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయుట, రూ.5 కోట్లతో నార్సింగిలో మూడు ఎకరాలతో పిల్లలకు, పెద్దలకు అనువుగా తగు సౌకర్యాలతో పార్కును ఏర్పాటు చేయుట, అల్లు స్టూడియో నుంచి గ్లోబల్ హెడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం, మంచిరేవులలో 2 జంక్షన్ల నిర్మాణం, పుల్కాపూర్ నాలా పునరుద్ధరణ, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఇదివరకే మొదలు పెట్టి అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేయుట, నార్సింగిలో రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేయుట వంటి పనులను త్వరితగతిన చేపట్టాలని కమిషనర్‌ను ఆదేశించినట్లు వారు తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మెన్ వేణుగౌడ్, గుడి మల్కాపూర్ మార్కెట్ చైర్మెన్ మల్లేశం, మున్సిపల్ మాజీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నార్సింగి పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, డీఈ నరేష్, టీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి


కొడంగల్, మార్చి 12 (మేజర్ న్యూస్):

ఫర్టిలైజర్స్ డీలర్‌లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి సూచించారు. బుధవారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్ రైతు వేదికలో నిర్వహించిన డివిజన్ స్థాయి అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రాబోయే వర్షాకాల సీజన్ పంటల సాగుకు సంబంధించి ఫర్టిలైజర్స్ డీలర్‌లు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. రైతులు నష్టపోకుండా, నకిలీ విత్తనాల బారిన పడకుండా డీలర్‌లు సహకరించాలన్నారు. విత్తనాలు, ఎరువుల విక్రయాలపై రికార్డుల నిర్వాహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అనుమతి లేని విత్తనాలు, నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా నివారించేందుకు డీలర్‌లు వ్యవసాయ శాఖకు సహకరించాలన్నారు. దుకాణాల్లో విత్తనాలను అక్రమంగా నిల్వ ఉంచడం, రవాణా, లూజుగా విక్రయించినా జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలకు గురి కావాల్సి వస్తుందన్నారు.

రైతులను మోసానికి గురి చేస్తే పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, నాసిరకమైన విత్తనాలు అమ్మితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు జి.తులసి, హిమబింధు, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజురాథోడ్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

- శామీర్‌పేటలో వైభవంగా జరిగిన ఉత్సవం
- హాజరైన ఎమ్మెల్యే మల్లా రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వజ్రేష్ యాదవ్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 12): తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో ని శామీర్‌పేటలో బుధవారం శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, దైవభక్తితో మానసిక ప్రశాంతత లభిస్తుం దని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సత్సంబంధాలను ప్రోత్స హిస్తాయి అని వ్యాఖ్యానించారు. కళ్యాణ మహోత్సవం లో మాజీ జెడ్పిటిసి మహ ంకాళి అనితా లాలయ్య, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, శ్రీ కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్, మాజీ ఎంపిటిసి సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు బండి శ్రీకర్ రెడ్డి, నవీన్, చాంద్ పాషా, వంగ వెంకట్ రెడ్డి సహా భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాడ్లాపూర్ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



విద్యార్థులకు స్కూల్ బ్యాగుకు పంపిణీ చేస్తున్న దృశ్యం



పంపిణీ చేసిన బ్యాగులతో విద్యార్థులు.

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 12): పరిగి మండల పరిధిలోని కడ్లాపూర్ గ్రాంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సంకల్ప ఫౌండేషన్ మరియు జె ఎస్ డబ్ల్యూ ఫౌండేషన్ వారి ఉమ్మడి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బుధవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెరగాలని, విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల తల్లిదండ్రులు పాఠశాలకు రోజు పంపించడానికి అవకాశం ఉంటుందని హాజరు శాతం పెరుగుదల ఉంటుందని , భవిష్యత్తులో డ్రాప్ ఔట్ లేకుండా అందరికీ నాణ్యమైన విద్య అందించబడి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జె ఎస్ డబ్ల్యూ ఫౌండేషన్ సభ్యులు సంతోష్ , సంకల్ప్ ఫౌండేషన్ సభ్యులు రాజేశ్వరి, విజయ్ , విండ్ పవర్ స్టేషన్ ఇంచార్జ్ అన్వలంగన్, మాజీ ఉపసర్పంచ్ సత్తయ్య, అంగన్వాడి టీచర్ సంతోష, సత్యనారాయణ, విజయ శింహ,రాఘవేందర్ పాల్గొన్న దం తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజం రంగరాజన్‌కి మద్దతుగా ఉంటుంది

### మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12):

చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై ఇటీవల జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆయనను వ్యక్తిగతంగా కలిసి పరామర్శించారు. సనాతన ధర్మ పరిరక్షణలో ముందుండే రంగరాజన్ పై దాడి హిందూ సమాజంపై దాడిగా పరిగణించాలని, దీనిపై అందరూ గళమెత్తాలని సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. హిందూ సమాజం ఏకతాటిపై నిలిచి రంగరాజన్ కి మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం పలు ధార్మిక అంశాలపై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు బందారు పవన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12): మేడ్చల్ శాసనసభ సభ్యులు చామకూర మల్లారెడ్డి బోయిన్‌పల్లి నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.మేడ్చల్ నియోజక వర్గం గోధుమకుంట గ్రామానికి చెందిన వంగేటి బాల్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డికి మంజూరైన 33,000/- (ముప్పై మూడు వేల రూపాయలు) చెక్కును స్వయంగా ఆయన అందించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సహాయం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నిధులు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామస్థుల నుండి వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి, మాజీ 6వ వార్డు సభ్యులు తాండూరి సంధ్య దశరథ గౌడ్, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు మండల మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం

- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 12): నేడు కుల్కచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు నిర్వహించే సర్వసభ్య సమావేశానికి కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి): మండల పరిధిలోని మోమిన్ ఖుర్దు గ్రామంలో ఎంపీ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం పనుల ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా నిధులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్ ,సీనియర్ నాయకుడు పాండు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు రమేష్, గ్రామ పెద్దలు రాజేందర్ రెడ్డి, బీసీ మోర్చ జిల్లా నాయకులు శ్రీకాంత్, అర్జున్ రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ప్రతిభకు గౌరవం - సమాజ నిర్మాణంలో అగ్రభాగంలో మహిళా మణులు

- మహిళా దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( మార్చి 12): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలు సమాజ నిర్మాణంలో కీలక స్థానం కలిగి ఉన్నారు అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో సమాన హోదా పొందేలా మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని, వారికి సహాయంగా నిలవడం సమాజ బాధ్యత అని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ప్రతీకగా ఈ వేడుకలు నిలుస్తాయని, వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, డిప్యూటీ డిఎం హెచ్వో డాక్టర్ శోభారాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి,



సిడబ్ల్యూసి మెంబర్ ఎం. అర్చన, సిడిపిఓలు శారద, రేణుక, స్వాతి తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సభ్యులు, మహిళా ఉద్యోగులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న మహిళలు వేడుకలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను సత్కరించి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనుభవాలను పంచుకున్న మహిళలు ఎదుర్కొన్న సవాళ్లు, విజయాలు మిగతా మహిళలకు స్ఫూర్తినిచ్చాయి.



# ఉపాధి హామీ కూలీలకు ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి
- మీర్‌ఖాన్‌పేట్‌లో ఉపాధి పనులు పరిశీలిన, ఎంపీడీవో రికార్డుల తనిఖీ



కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్(మార్చి 12): ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశం లో మౌళిక వసతులు కల్పించాలని జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి చూచించారు. బుధవారం కందుకూరు మండల పరిషత్ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలోని మీరఖాన్‌పేట్ గ్రామంలో



ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న సీఈవో

జరుగుతున్న ఉపాధిహమీ పనులను పరిశీలించారు. పని ప్రదేశాన్ని పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున పనిప్రదేశానికి ఉదయమే వచ్చి పని పూర్తి చేసుకుని తొందరగా వెళ్లాలని సూచించారు. ఎండకాలం వస్తున్న వేళ కూలీలకు త్రాగునీరు సదుపాయం కల్పించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. నర్సరీని సందర్శించి వే డి రాని బ్యాగులలో మళ్ళీ విత్తనాలు కాని నారుగాని నాటాలని సీఈవో ఆదేశించారు. సీఈవో వెంట ఎంపీడీవో సరిత, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఏపీవో రవిందర్‌రెడ్డి, టీఏ గోపాల్, రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 లో మెరిసిన ఆణిముత్యం



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 12): తల్లిదండ్రులు మరణించినా, నిరుపేద కుటుంబం అయినా వెనుకడుగు వేయకుండా గ్రూప్-2 పరీక్షలో సత్తా చాటాడు వికారాబాద్ జిల్లా దోమ మండలపరిధిలో ని బ్రాహ్మణపల్లి తండాకు చెందిన నేనావత్ అనిల్. బుధవారం విడులైన గ్రూప్-2 ఫలితాల్లో స్టేట్ 106 ర్యాంక్, ఎస్టి ల్లో 4వ ర్యాంక్ సాధించాడు. అనిల్ నిరుపేద కుటుంబమైనా స్టేట్ లెవెల్లో సత్తా చాటడంతో గ్రామస్థు లు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలుపుతున్నారు. పాఠశాలలను సందర్శించిన మండల విద్యాధికారి వెంకట్. దోమ మండల పరిధిలోని బాస్పల్లి, రత్న నాయక్ తండా, గొడుగోని పల్లి,పాఠశాల లను దోమ మండల విద్యాధికారి వెంకట్ సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. అనంతరం విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందిస్తూ రుచికరంగా చేయాలని తగు సూచనలు చేశాడు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ 8వ వార్డు భవానీ కాలనీవాసుల పోరాటం ఫలించింది

- పార్కు స్థలాన్ని కాపాడిన కార్పోరేషన్ అధికారులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 12): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 8 వ వార్డులోని భవానీకాలనీవాసుల పోరాటం ఫలించింది. వారి పోరాటం ఫలితంగా బుధవారం కోట్ల రూపాయల విలువైన పార్కు స్థలాన్ని కార్పోరేషన్ అధికారులు కాపాడారు. కార్పోరేషన్‌లోని పార్కు స్థలం, దేవాలయం స్థలం, వాటర్ ట్యాంకు స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరడంతో అధికారులు స్పందించారు. ఈ మేరకు బుధవారం పార్కు స్థలం, దేవాలయం స్థలం, వాటర్ ట్యాంకు స్థలాల వద్ద సూచిక బోర్డులను టౌన్ ప్లానింగ్ అధికారిణి వాణి వేయించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికంగా ఆయా స్థలాలను కాపాడాలని తమ దృష్టికి రావడంతో వాటి వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో పెద్ద స్థాయిలో అభివృద్ధి పనులు చేపడమతాని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారి వాణిలకు కాలనీవాసులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# మిలటరీ కాలేజీలోకి ప్రవేశ పరీక్ష...

- మార్చి 31లోగా దరఖాస్తు
- జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12): రాష్ట్రీయ ఇండియన్ మిలట రీ కాలేజీ (ఆర్ఐఎం), డెహ్రాడూన్‌లో ప్రవేశానికి ప్రత్యేక పరీక్షను నిర్వహించను న్నారు. తెలంగాణ విద్యార్థుల కోసం ఈ పరీక్ష జూన్ 1న జరుగుతుంది. ఈ పరీక్ష కు సంబంధించిన పూర్తి నోటిఫికేషన్ యస్సీఈఆర్టీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. అభ్యర్థులు ఆర్ఐయంసీ వెబ్‌సైట్ నుంచి అప్లికేషన్ ఫారమ్ పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను రెండు ప్రతులలో ఎస్సీఈఆర్టీ కార్యాలయానికి మార్చి 31, 2025 లోగా సమర్పించాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) ఐ. విజయ కుమారి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిభావంతులైన విద్యార్థులు వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించి, పరీక్షకు సమర్థంగా సిద్ధం చేయాలని డి.ఈ.వో సూచించారు. అదనపు వివరాల కోసం అభ్యర్థులు యస్సీఈఆర్టీ వెబ్‌సైట్ (scert.telangana.gov.in)ను సందర్శించవచ్చు.

# ఈనెల 20న తై బజార్ చికెన్ వ్యర్థాల సేకరణకు వేలం



మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 12) ఈనెల 20వ తేదీన ఉదయం 11 గంటల కు ఆమనగల్లు మున్సిపల్ కార్యాల యంలో తైబజార్, చికెన్ వ్యక్తల సేకరణ కు వేలంపా ట నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శంకర్ నాయక్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఈ నెల 19వ తేదీలోగా మునిసిటిపా లిటీ పేరిట తైబజార్ కు రెండు లక్షల 75వేలు, చికెన్ వ్యర్థాల సేకరణకు 25 వేల రూపాయలు డిడిని చెల్లించి మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. వేలంలో పాల్గొన్న వ్యక్తులు మున్సిపాలిటీకి ఎలాంటి బకాయిలు ఉండవద్దని, 30 లక్షల విలువ చేసే ఆస్తి ధ్రువీకరణ పత్రాన్ని డిడి వెంబడి అందజేయాలని ఆయన పేర్కొన్నారు. టెండర్ పొందిన వ్యక్తి మొదటి త్రైమాసిక వాయిదా కింద మున్సిపాలిటీలో నిధులు జమ చేయాలని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొనాలని కమిషనర్ కోరారు.

# నాణ్యమైన భోజనం అందించాలి

- ఆశ్రమ పాఠశాలన సందర్శించిన అధికారులు



కూరగాయలను పరిశీలిస్తున్న దృశ్యం

చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 12): విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యమైది అందించాలని తహసీల్దార్ ప్రభులు,ఎంపీడీఓ సోమలింగం జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆశ్రమ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలచందర్ కు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులకు మంచి చదువుతో పాటు పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రపంచంలో ఎంత ఎత్తుకు ఎదగాలన్న చదువుతో మాత్రమే సాధ్యమని విద్యార్థులతో అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలల్లో పాల్గొనీ పాఠశాలకు, ఉపాధ్యాయు లకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లింగప్ప,పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,మహేష్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్

● వెంకటేష్‌ప్రసాద్ ● ఒక్క విద్యార్థి గైరాజర్

● చీఫ్ సూపర్‌డెంట్ అన్వర్

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 12):
ఆరవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా జరిగాయి. బుదవారం పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఒక్క విద్యార్థి గైరాజర్ అయినట్లు పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షల చీఫ్ సూపర్‌డెంట్ అన్వర్ తెలియచేశారు. పరీక్ష సమయంలో ఇతర వారు ఎవరిని లోనికి అనుమతించరాదని ఎమ్మోర్వో ఆదేశిం చారు. ప్రస్తుతం పరీక్షలు ప్రశాతంగా జరుగుతుందన్నారు. పరీక్ష సమయం పూర్తి అయిన తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు. మొత్తం 184 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఒక్కరు గైరాజర్ కాగ,181 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చెప్పారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని, చుట్టు


పరీక్ష కేంద్రంను పరిశీలించిన తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్

పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్‌లను మూయిచడం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలియచేశారు.పరీక్ష నిర్ణిత సమయానికి విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యం అయిన కేంద్రంలోని అనుమతించ వద్దని ఇంటర్ బోర్డు నిబందనలు విధించడంతో విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో మహిళ బావిలో ఆత్మహత్య

● వివరాలు తెలిపిన ఎస్ఐ కే. అరుణ్ కుమార్


బావిలో మహిళా మృతదేహం


మృతురాలు పావని (ఫైల్ ఫోటో)

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (మార్చి 12)ః ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన నవాబ్ పేట్ మండలం నారేగూడ చోటు చేసుకుంది. ఎస్ఐ కే.అరుణ్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం పోచనోళ్ల పావని (30)


పంచనామా చేస్తున్న పోలీస్ అధికారులు.

భర్త పరమేష్ ఇద్దరు పిల్లలతో కలిసి నారేగూడ గ్రామంలో జీవనం సాగిస్తోంది. బుధవారం మృత్యురాలు పావని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని సమాచారం రావడంతో ఎస్సై కే.అరుణ్ కుమార్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.మృత్యురాలు తండ్రి బుర్ర భీమయ్య తమ కూతురు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మేడ్చల్ జిల్లా ఇన్చార్జిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12)ః
యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడోసారి ఎన్నికైన వెలిమినేటి సురేష్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిగా నియమితులయ్యారు. యువజన కాంగ్రెస్ అఖిల భారత అధ్యక్షులు ఉదయభాను చిబ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఇంచార్జ్ సురభి దివేది, సయ్యద్ ఖలీద్ మరియు రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తూ, బూత్ స్థాయిలో కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసి, పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తల్ని క్రమశిక్షణతో తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తానని, పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.15 ఏళ్లుగా యువజన కాంగ్రెస్‌లో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి పలు పదవుల్లో సేవలందించిన సురేష్, 2023 శాసనసభ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జిగా పార్టీ విజయానికి కృషి చేశారు. ఇంటింటి ప్రచారం ద్వారా ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు చేరవేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన డోర్ టు డోర్ ప్రచారంలో రెండవ స్థానం సాధించడంలో కీలకపాత్ర పోషించారు.

# కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 12)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కుల్కచర్ల తహసిల్దార్ మురలీధర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనానికి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం పట్ల సంతృప్తి చెందారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం దిశగా పయనించాలని చెప్పారు. పాఠశాలకు 100 శాతం రిజల్ట్ తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్, పాఠశాల ఉపాధ్యా బృందం ఉన్నారు.

# చెరువులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 12)ః శామీర్ పేట పెద్ద చెరువులో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో, చెరువులో మృతదేహం తేలియాడుతున్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించగా, మృతుడు భీమనాతి రాజ శివకుమార్ (37), ఇందిరమ్మ కాలనీ, బహదూర్‌పల్లి నివాసిగా గుర్తించారు. ఈ నెల 8న డ్యూటీకి వెళ్లిన శివకుమార్ తిరిగి ఇంటికి చేరకపోవడంతో, అతని భార్య లక్ష్మి దుండిగల్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేయించారు. ప్రాథమిక సమాచారం మేరకు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా శివకుమార్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రతిపక్ష పార్టీ సర్పంచుల బిల్లుల నిలిపివేత

● మాజీ సర్పంచు రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 12)ః మధ్య కాలం లోని సర్పంచులు తొంబై శాతం ప్రతి పక్ష (బీఆరెస్ )పార్టీ అనుకూల సర్పంచులే ఉంటారని ప్రభుత్వ పాలకులు సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వడం లేదని మాజీ సర్పంచుల సంగం నాయకులు కె. రాజిరెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల మొదటి రోజు మాజీ సర్పంచిలు బిల్లుల చెల్లింపుల కోసం. అసెంబ్లీ కి వెలుతారన్న సమాచారం మేరకు దోమ పోలీసులు బుధవారం దోమ మండల కేంద్ర సర్పంచ్ కె.రాజిరెడ్డి ఇంటికి వెళ్లి హౌస్ అరెస్ట్ చేసి ఎక్కడ వెళ్ళవద్దని జిల్లా పోలీసు అధికారుల ఆదేశాలను రాజిరెడ్డి కి వివరించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ వైఖరి పై మండి పడ్డారు పోలీసులతో నీరసనలను అనుగదొక్కిన పార్టీలు ఏమయ్యాయో గుర్తు చేస్తూ మాజీ సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు యేనమిది వందల కోట్లకు పైగా చెల్లించాలని ప్రభుత్వమే లెక్కలు చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మాజీ సర్పంచ్ లను ఇబ్బందుల పాలు చేస్తున్న ప్రభుత్వం ఎక్కువ రోజులు మనుగడ సాధించదని అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇరవై కోట్లకు పైగా బిల్లులు రావాల్సిన విషయం గుర్తు చేస్తూ ప్రభుత్వ పెద్దలు అప్పుల పాలు అయిన మాజీ సర్పంచ్ లను ఆదుకోవాలని రాజిరెడ్డి కోరారు.

# యాదవులు అన్నీ రంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు జింకల యాదయ్య యాదవ్

బొంరాస్‌పేట్, మార్చి 12 (మేజర్‌న్యూస్): యాదవులు అన్నీ రంగాల్లో రాణించాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు జింకల యాదయ్య యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం దుద్యాల మండలంలోని చిలుముల్‌మైలారంలో యాదవ సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోపాల్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నర్సిములుయాదవ్, ఉపాధ్యక్షులుగా రవియాదవ్, నరేశ్‌యాదవ్, కోషాధికారిగా మొగులయ్య యాదవ్, కార్యదర్శులుగా శ్రీనివాస్‌యాదవ్, మొగులయ్య యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా వెంకటయ్యయాదవ్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాఘవేందర్‌యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె బస్వరాజ్‌యాదవ్, మండల అధ్యక్షులు నర్సిములుయాదవ్, రామక్రిష్ణ యాదవ్, నర్సింహాయాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌యాదవ్, ఉపాధ్యక్షులు నర్సిములుయాదవ్, ప్రభాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య హబ్‌గా మారబోతున్న యాలాల

● దౌలాపూర్‌లో ఇంటిగ్రేటేడ్ స్కూల్ హర్షణీయం

● బషీరాబాద్ రోడ్డు విస్తరణ పనులకు 68 కోట్లతో శంకుస్థాపన ● యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 12)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో నియోజకవర్గం విద్యా,వైద్య రవాణా అభివృద్ధితో యాలాల మండలంలో దౌలాపూర్‌లో సుమారు 25 ఎకరాలలో అన్నివర్గాల విద్యార్థుల కోసం ఇంటిగ్రేటేడ్ స్కూల్ నిర్మించడం చరిత్రత్మకం అన్ని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే కృషితో మండలం పరిధిలోని, నర్సింగ్ కళాశాల, మతా శిశు ఆసుపత్రి, ఐటిఐ,వివిధ గురుకుల పాఠశాలలు నూతనంగా మంజూరైన ఇంటిగ్రేటేడ్ నిర్మాణానికి రూ 200 కోట్లల నిధులు మంజూరు. విద్యార్థుల విద్యకు పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని అన్నారు. ఇంటిగ్రేటేడ్ స్కూల్ మంజూరుపై హర్షం వ్యక్తం చేశారు. అగ్గనూర్ రైతు వేదిక సమీపంలో అగ్గనూర్ నుంచి బషీరాబాద్ రోడ్డు విస్తరణ పనులకు రూ 68 కోట్లతో శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంఆర్పీఎస్‌వి న్యాయబద్ధమైన పోరాటం

**● కీసరలో MRPS ఆధ్వర్యంలో విజయవంతంగా 3వ రోజు కీసర మండల నిరసన దీక్షలు**

**● సంఘిభావం ప్రకటించిన బిజెపి నేతలు**




కీసర,మేజర్ న్యూస్(మార్చి 12): ఎస్సి వర్గీకరణ డిమాండ్లలో భాగంగా ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైన దని రాష్ట్ర బీజేపీ నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్వకేట్ బార్ అసోసియేషన్ మెంబర్ బోడ శ్రీనివాస్ మాదిగ లు పేర్కొన్నారు. కీసర మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మంచాల మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగల ఆధ్వర్యంలో 3వ రోజు నిరసన దీక్ష విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీజేపీ నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్వకేట్ బార్ అసోసియేషన్ మెంబర్ బోడ శ్రీనివాస్ రావు మాదిగ, కీసర మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కొల బాల్ రాజ్ యాదవ్ లు విచ్చేసి దీక్షకు విచ్చేసి సంఘీభావం ప్రకటించారు. కీసర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంచాల మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాతనే గ్రూప్ 1,2,3 అలాగే ఇతర ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి పిలుపుమేరకు అహర్నిశలు పాటు పాడుతామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కర్రె గణేశ్ మాదిగ మాట్లాడుతూ గతేడాది ఆగస్ట్ 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ బిడ్డలకు వర్గీకరణపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ధర్నాకు కుషాయిగూడ ఆర్టీసీ డిపో






యూనియన్ నాయకులు చినింగని ఆనంద్ మాదిగ, హాకింపేట ఆర్టీసీ డిపో యూనియన్ నాయకులు శివ మాదిగ, మండల మాజీ ఎంపీపీ రామారం సుజాత మాదిగ, గోధుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల పెంటయ్య మాదిగ, ములుగు మండల %వీ=ూా% కార్యదర్శి కొమ్ము వినోద్ మాదిగ గార్లు విచ్చేసి ధర్నా కు సంగీభావం ప్రకటించారు. కార్యక్రమంలో కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు శీలం మల్లేష్ మాదిగ, మండల %వీ=ూా% ఉపాధ్యక్షుడు కంచమీది సంతోష్ మాదిగ, చిర్యాల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాదిగ, %వీూ=ూ% రాంపల్లి గ్రామ ఉపాధ్యక్షుడు మంచాల నర్సింగ్ రావు మాదిగ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పొడుగొల్ల రవి మాదిగ, మీసాల శ్రీశైలం కొమ్ము లక్ష్మన్, మీసాల భాస్కర్ మాదిగ, నిరుడు మధుబాబు మాదిగ, చినింగని వినోద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీసుల విజయం

## 16 తులాల బంగారం స్వాధీనం - నిందితులు అరెస్ట్

**● నాగారం దొంగతనం కేసును క్షణాల్లో ఛేదించిన కీసర పోలీసులు ● రాంపల్లి వద్ద నిందితుల అదుపులోకి - పోలీసుల చాకచక్యం ప్రశంసనీయం**

కీసర,మేజర్ న్యూస్(మార్చి 12):కీసర పోలీసులు తమ అప్రమత్తతతో నాగారం దొంగతనం కేసును క్లూస్ లేకుండానే ఛేదించారు. నాగారం ప్రాంతంలో మార్చి 8వ తేదీ రాత్రి జరిగిన భారీ దొంగతనంలో 16 తులాల బంగారు ఆభరణాలు, నగదు దొంగిలించబడింది. బాధితుడు కొప్పుల ప్రదీప్ కుమార్ (29) ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, తక్కువ సమయంలోనే నిందితులను పట్టుకోవడంలో సక్సెస్ అయ్యారు.

**నిందితుల అదుపులోకి ఎలా?**

మంగళవారం రోజు ఈ నెల 11న, మధ్యాహ్నం, రాంపల్లి గ్రామ యోగా బొమ్మల చౌరస్తా వద్ద తనిఖీలు చేస్తున్న కీసర క్రైమ్ టీం, ఒక నగల దుకాణం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పరిశీలించింది. వారిలో ఒకరు పాత నేరస్థుడు నూతక్కి అవినాష్ (38, రాంపల్లి) కాగా, మరొకరు చెల్లపల్లి కోటేశ్వరరావు ఏ కోటేశ్ (40, చింతల్) అని గుర్తించారు. వారి వద్ద తనిఖీ చేయగా, భారీ మొత్తంలో బంగారు ఆభరణాలు లభించాయి. అనుమానంతో కఠినంగా విచారించగా,ఈ నెల 8-9న, నాటి రాత్రి నాగారం ప్రాంతంలో ఇంట్లో చొరబడి దొంగతనం చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు.

**పోలీసుల విజయంతో ప్రజల్లో హర్షం:**

కీసర పోలీసులు 16 తులాల బంగారం స్వాధీనం చేసుకుని, నిందితులను కోర్టులో హాజరుపరిచారు. కోర్టు వారి రిమాండ్‌ను విధించి, జైలుకు తరలించింది.పోలీసుల అలర్ట్‌నెస్, చాకచక్యం ప్రజల మన్ననలు పొందింది. ఈ విజయంతో ప్రజలు కీసర పోలీసుల తక్షణ స్పందన, నేర నిరోధకతకు ప్రశంసలు కురిపిస్తున్నారు. "ఇలాంటి అప్రమత్తత ఎప్పుడూ కొనసాగాలని, పోలీసులు మా భద్రత కోసం పనిచేస్తుండటం గొప్ప విషయమని" స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యం

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యమని, ఇది ఉత్పాదకతను పెంచడంతో పాటు ప్రజారోగ్యం మెరుగుపరచడం, అసమానతలను తగ్గించడం వంటి దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలకు దారితీస్తుందని డాక్టర్ రెడ్డీస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు అబి,ప్రాయ పడ్డారు. హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం 'ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆలోచనలు, ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన మార్పిడికి వేదికగా ఈ సదస్సు ఉపకరిస్తోంది. ఆర్థిక పరిమితులు, రాజకీయ సమస్యలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన శ్రామిక శక్తి వంటి సవాళ్లను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగం (యూహెచ్ సీ) ఎదుర్కొంటోందని డాక్టర్ ఆకెళ్ళ తెలిపారు. యూహెచ్ సీని ప్రోత్సహించడంలో కీలకమైన సాధనాలుగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ హెల్త్ కేర్, టెలిమెడిసిన్, వ్యక్తిగతీకరించిన వైద్యం వంటి వినూత్న పరిష్కారాలను ఆయన సూచించారు. ప్రతి పౌరుడికీ మందులు సరమైనవి గా ఉండేలా మనం నిర్ధారించుకోవాలని డాక్టర్ ఆకెళ్ళ స్పష్టీకరించడంతో పాటు ఈ ప్రయత్నంలో సహకరించాలని శాస్త్రీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు.

# మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా సంతోష్ గౌడ్

**● పని చేసే వారికే ప్రాధాన్యతవారినే పార్టీ గుర్తిస్తది**




వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 12): యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వికారాబాద్ ప్రాంతానికి చెందిన నాయకుడు సంతోష్ గౌడ్ ను మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సంతోష్ గౌడ్ మాట్లాడుతూ.. తమకు అప్పజెప్పిన బాధ్యతలకు అనుగుణంగా పనిచేసేం దుకు సంసిద్ధం అయ్యామన్నారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ను అందరిని కలుపుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు. పని చేసే వారికే ప్రధ్యాన్యత ఉంటుందని, వారినే పార్టీ గుర్తిస్తుందని తెలిపారు.

## మతి స్థిమితం లేని యువకుడి అదృశ్యం...




**మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చ్ 12 :** మతి స్థిమితం లేని ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఝూరండ్ రాంచీ ఇర్బాపహంటేలి గ్రామానికి చెందిన నితీష్ కుమార్ ముండాకు మతి స్థిమితం సరిగా లేదని, ఫిబ్రవరి 28న స్వగ్రామం నుంచి వెళ్లిపోగా, చిలకల గూడ పోలీసులు గుర్తించారని పోలీస్‌లు తెలిపారు. మేడిపల్లిలోని అమ్మ ఆయశర ఫౌండేషన్లో చేర్పించగా అతను ఎవరికీ చెప్పకుండా మార్చి 1న అక్కడి నుంచి అదృశ్యమయ్యాడు. దీంతో అతని అన్న నిఖిల్ మేడిపల్లి పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి పోలీస్‌లు తెలిపారు.

## పరమేశ్వరుని కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి : పి. నాగి రెడ్డి

**భరత్ నగర్ శ్రీ హరి హర క్షేత్ర ఆలయంలో వైభవంగా శివ మహా పడిపూజ**

మూసాపేట మేజర్ న్యూస్ :

పరమేశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని వారందరికీ పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతులు ఆంజనేయ చారి, వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి, రమేష్, వికె రావు, నాగరాజు, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన 'వెంకన్న' ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పట్టణ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలో గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీకి చెందిన 14 మంది సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.బుధవారం ఆలయ ఆవరణ లో జరిగిన కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె.మోహన్ రెడ్డి, ఆలయ కార్య నిర్వ హణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులు సానాది శంకర్, గుడిదెన పద్మావతీ, జెక్సనీ శ్రీధర్ (రాజు) నిజంపురం, మోర పాండుశ్రీకాంత్, వెలమా జాల రవీందర్ రెడ్డి, బొండ్లి కుమార్ సింగ్, వడ్ల ఏగొండ, పెండం అనిత, మన్య హేమంత్ కుమార్, వెంకట స్వామి, కొత్త సంజయ్ కుమార్, బండారు రత్నాకర్ రావు, పిట్ల గణేష్ (కన్నా)లు బాధ్యతలను చేపట్టారు. ఏడాది పాటు ఈ 14 మంది కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారని ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.

## ఏమ్మైల్సి ఎన్నికల్లో మాల పట్టభద్రులు పాలకులకు బుద్ధి చెప్పాలి

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ**

హైదరాబాద్ / మేజర్ న్యూస్ :ఉత్తర తెలంగాణా లో జరగబోయే ఎమ్ ఎల్సి ఎన్నికల్లో తమ ఓట్ల ద్వారా ఎస్సి వర్గీకరణ వాదులకు తగిన గుణపాఠం చెప్పకపోతే మాలలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉన్నదని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. మాల సామాజిక వర్గాన్ని నమ్మించి గొంతు కోసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో ఇప్పుడే వొచ్చిందని, పబ్బతి శ్రీకృష్ణ మాల పట్టభద్రులకు గుర్తు చేశారు.

# తెలంగాణలో తొలి సీనియర్ సిట్టింగ్ వాలీబాల్

● ఛాంపియన్‌షిప్–2025 ఘనంగా ముగింపు




బహుమతులు అందజేస్తున్న దృశ్యం.

షామిర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 12)ః తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించిన సీనియర్ సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్–2025 విజయవంతంగా ముగిసింది. మార్చి 11, 12 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 200 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

**విజేతల జాబితా:**

పురుషుల విభాగంలోః ప్రథమ బహుమతి: వరంగల్,

ద్వితీయ బహుమతి: మేడ్చల్,

తృతీయ బహుమతి: కరీంనగర్,

మహిళల విభాగంలోః ప్రథమ బహుమతి: జనగాం,

ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 13వ జాతీయ పారా సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్–2025 కోసం ఎంపిక చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, హెలెన్ కెల్లెర్స్ ఇన్స్టిట్యూట్ అధ్యక్షుడు పఠాన్ లయన్ ఉమ్మర్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు సింగారపు బాబు, ధీరావత్ మహేష్, గాడిపల్లి ప్రశాంత్, టి. సంజీవయ్య, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, చింటూ రెడ్డి, శంకర్ నాయక్, నాగరాజు, ఆర్. నరేశ్ తదితరులు ఈ విజయవంతమైన టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి :ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● రూ. కోటి 35 లక్షలతో చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ ట్రైన్ పనులు ప్రారంభం



సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

కోటపల్లి మేజర్ న్యూస్ మార్చి 12 : గ్రామాలను అభివృద్ధి పరచడం కాంగ్రెస్తోనే సాధ్యమని తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం కోటపల్లి మండల కేంద్రంతో పాటు ఇందోల్, ఒగ్లపూర్, అన్నాసాగర్, బుగ్గపూర్, లింగంపల్లి గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ. కోటి 35 లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ ట్రైన్ పనులను స్థానిక



నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి 05, షాదీ ముబారక్ 05 చెక్కులను లబ్ధిదారు లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ... గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద కోటి 35 లక్షల హెచ్చించి చేసిన సిసి రోడ్లు, పనులను ప్రారంభించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, సర్పంచులు నక్కల విజయలక్ష్మి, శివానందం, జ్ఞానేశ్వర్, మాజీ ఉపసర్పంచ్లు జంగం సంగయ్య, రియాజ్, మా జీ మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు నక్కల బందయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ జనరల్ సెక్రెటరీ దినేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్, జూనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాంపల్లి చౌరస్తాలో పిస్తా హౌస్ ప్రారంభం


● పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



కీసర, మేజర్ న్యూస్(మార్చి,12):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో పిస్తా హౌస్ ను ఘనంగా బుధవారం ప్రారంభించారు. ఈ వేడుకలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై మున్సిపల్ మాజీ ఛైర్మన్ చంద్రా రెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

**ముఖ్య అతిథుల ప్రసంగం:**

ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, "నాగారం లాంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో పిస్తా హౌస్ లాంటి ప్రముఖ సంస్థ ప్రారంభం కావడం గర్వించదగ్గ విషయం. ఇది స్థానిక ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. ప్రభుత్వం వ్యాపార అభివృద్ధికి మరింత మద్దతుగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.



అదే విధంగా, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, "మంచి ఆహారం అందించే సంస్థలు అభివృద్ధి చెందుతున్న శహరాల్లో పెరగడం శుభసూచకం. రాంపల్లిలో ఇటువంటి రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించే పిస్తా హౌస్ ప్రారంభం కావడం ఆనందదాయకం. ప్రజలు ఇక్కడ మంచి సేవలను పొందాలని ఆశిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల సీనియర్ నాయకులు, ఆయా పార్టీల అధ్యక్షులు, అలాగే మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శ్రీ పెద్దమ్మ,పెద్దిరాజుల కళ్యాణ విగ్రహాలను అందజేసిన దొంతరబోయిన రాజు ముదిరాజ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 12) :శామీర్ పేట్, పూడూర్, అలియాబాద్ ఉమ్మడి గ్రామాల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు దొంతరబోయిన రాజు ముదిరాజ్ బుధవారం శామీర్ పేట్ గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ బోనాల జాతరలో భాగంగా శ్రీపెద్దమ్మ, పెద్దిరాజు కళ్యాణ విగ్రహాలను విరాళంగా అందజేశారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారవోని నాగప్ప కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 12)ః మండలం చెల్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారేవోని నాగప్ప భార్య అనారోగ్యంతో రెండురోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ధైర్యంన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటమ్మ పకిరప్ప, మధుసుధన్ యాదవ్, మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాలరాజ్ యూత్ నాయకులు రావులపల్లి మహేష్, గోవర్ధన్, మహిపాల్, మాల అంజిలాప్ప, మాజీ డైరెక్టర్ రాజప్ప, మాజీ వార్డ్ మెంబెర్ మాల మోగులప్ప, ఎర్ర రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.


## మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్‌లకు శుభాకాంక్షలు

● మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోమ్మక్ అజయ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి12)ః జాతీయ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్‌లుగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్,గడ్డం ఇందుజా రెడ్డికి నియామక పత్రాన్ని అందించారు. ఈ సంధర్భంగా నియమితులైన ఇంచార్జులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోమ్మక్ అజయ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లవేళలా ఇంచార్జ్‌లకు అందబాటులో యూత్ కాంగ్రెస్ పని చేస్తుందన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 12)ః తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో మియాపూర్ ప్రాంతానికి చెందిన మనోహర్ ధర్మ పత్ని మంజుల దంపతులు బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ చేసిన దంపతులను ఘనంగా సన్మానించారు.